కడెం బేసిన్‌కు కష్టకాలం



▸ భూగర్భ నీటికి ముప్పు ▸ ఆయకట్టుపై ప్రత్యేక అధ్యయనం ▸ 98 గ్రామాల్లో తాగు, సాగునీటికి ముప్పు ▸ ఆందోళన రేకెత్తిస్తున్న భూగర్భ జల శాఖ రిపోర్టులు ▸ ఎరువులు, క్రిమిసంహారకాల అధిక వినియోగంతో సమస్య తీవ్రం



భూగర్భంలోని నీటిని సర్వే చేస్తున్న అధికారులు

నిర్మల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గోదావరి బేసిన్ భూగర్భ జలం విషపూరితంగా అవుతున్నట్లు సంబంధిత అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా కడెం నది బేసిన్ ప్రాంతంలోని భూగర్భజలాలు అధికమొత్తంలో విషపూరితమైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఏళ్ల నుంచి పంటలను సాగు చేస్తున్న ఆయకట్టు రైతులు విపరీతంగా రసాయనిక ఎరువులను వాడుతున్న కారణంగానే ఇక్కడి భూగర్భజలమంతా విషపూరితమైనట్లు అధికారులు నిర్ధారిస్తున్నారు. ఇక్కడి రైతులు ఖరీఫ్, రబీసీజన్‌ల కోసం గానూ ఫ్లోరైడ్, నైట్రేట్స్‌లున్న రసాయనిక ఎరువులను విపరీతంగా వినియోగిస్తున్న కారణంగానే ఇక్కడి భూగర్భజలంలో లిక్విడ్ కెమికల్స్ ప్రమాదకర మోతాదుకు చేరుకున్నాయని అంటున్నారు. ఈ మేరకు నిర్మల్‌లోని భూగర్భ జలశాఖ అధికారుల గత కొద్దిరోజుల క్రితం కడెం బేసిన్ పరిధిలోని భూగర్భజలంపై జరిపిన పరిశోధనలు ఇక్కడి భూగర్భ నీటి ప్రమాద తీవ్రతను వెల్లడిస్తున్నాయని అంటున్నారు. అపరిమిత మోతాదులో ప్రతీఏటా రసాయనిక ఎరువులను వాడుతున్న కారణంగా ఆ ఎరువుల సారమంతా భూగర్భంలోకి ఇంకిపోతుందని దీంతో నీటిలో ఫ్లోరైడ్, నైట్రేట్ల శాతం పెరిగిపోతుందని పేర్కొంటున్నారు. అధిక ఫ్లోరైడ్, నైట్రేట్స్‌లు కలిగి ఉన్న నీరును తాగడానికి కానీ పంటలకు సాగు చేయడానికి కానీ వినియోగించవద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కాగా భూగర్భ జలశాఖ అధికారులు జరిపిన పరిశోధన ద్వారా కడెం బేసిన్‌లోని 98 గ్రామాలకు ఈ భూగర్భజలంతో ముప్పు వాటిల్లనున్నట్లు పేర్కొంటున్నారు. ఈ గ్రామాల్లో బోరు బావుల నీటిని తాగేందుకు వాడవద్దని వారంతా సురక్షితమైన మిషన్ భగీరథ నీటిని మాత్రమే వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మేరకు పలు గ్రామాల్లో దీనిపై భూగర్భ జలశాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు.

ఆందోళన కలిగిస్తున్న భూగర్భ శాఖ నివేదికలు

కడెం కమాండ్ ఏరియాలో జిల్లా భూగర్భ జలశాఖ అధికారులు గత కొద్ది రోజుల క్రితం అక్కడి భూగర్భ జల పరిస్థితులపై పరిశోధన చేపట్టారు. ఈ ప్రాంతంలోని మొత్తం పన్నెండు పీజోమీటర్లు ఏర్పాటు చేసి బావుల నుంచి నీటిని సేకరించి ఆ నీటినంతా హైదరాబాద్‌లోని క్వాలిటీ లాబొరేటరీకి పంపారు. ఆ లాబొరేటరీల నివేదికలను పరిశీలించిన భూగర్భ జలశాఖ అధికారులు నివ్వెర పోయారు. ఈ ప్రాంతంలో రసాయనిక ఎరువుల వినియోగం కారణంగా భూగర్భజలంలో మే మాసానికి గానూ నైట్రేట్లు 4.43 మిల్లీ గ్రాముల నుంచి 138.91 పది మిల్లీ గ్రామ్ పర్ లీటర్ వరకు చేరుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. అలాగే గత నవంబర్ మాసంలో 5.84 శాతం నుంచి 328.15 శాతం వరకు నైట్రేట్లు పెరిగిపోయినట్లు గుర్తించారు. దీని ప్రకారం సాధారణం కన్నా 76 శాతం మేర ఎక్కువ నైట్రేట్‌లు భూగర్భంలో పేరుకుపోయాయని అం టున్నారు.

కష్టాల్లో కడెం బేసిన్..

కాగా కడెం బేసిన్‌లోని విషపూరితమవుతున్న భూగర్భ జలంపై ఇక్కడి భూగర్భ జలశాఖ అధికారులు నిర్వహించిన సర్వేలు ఆందోళన కలిగిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని భూగర్భ జలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో స్టడీ ఆఫ్ వాటర్ క్వాలిటీ పారామీటర్స్ ఆన్ కడెం రిజర్వాయర్ పేరిట నిర్వహించిన పరిశోధనల్లో అనేక వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. కడెం బేసిన్ పరిధిలోని భూగర్భ జలాల్లో ఇంత ఘోరమైన విషం పేరుకుపోయిందని తేలడం అందరిని ఆందోళనకు గురి చేస్తోంది. కాగా కడెం ప్రాజెక్టు పరిధిలోని లెఫ్ట్ కెనాల్ కింది 66,400ఎకరాలు, రైట్ కెనాల్ కింద 1700 ఎకరాల ఆయకట్టు ఉంది.



సర్వే చేస్తున్న అధికారి

రసాయనిక ఎరువుల వినియోగంతోనే..



కడెం బేసిన్ పరిధిలో భూగర్భ జలాలు విష పూరితమవ్వడానికి వ్యవసాయ సాగుకోసం ఉపయోగించే ఎరువులే కారణం. అక్కడి భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్, నైట్రేట్ల శాతం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో అక్కడి భూగర్భజలమంతా పూర్తిగా విషపూరితమవుతుంది. ఈ నీటిని తాగితే జనం రోగాల పాలవుతారు. సాగుకోసం కూడా ఈ నీటిని వినియోగించడం మంచిది కాదు. తాము కడెం బేసిన్‌లో సేకరించిన భూగర్భ జలాల నీటిని హైదరాబాద్‌లోని ప్రత్యేక లాబొరేటరీకి పంపి అక్కడి నివేదికలను తెప్పించాం. ఆ నివేదికల్లో కడెం బేసిన్‌లోని భూగర్భ జలమంతా క్రమంగా విషపూరితమవుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ప్రాంత ప్రజలకు మిషన్ భగీరథ లాంటి పథకం ద్వారా సురక్షితమైన నీరును తాగేందు కోసం అందించాలి. బోరు బావుల నీటిని కూడా అవసరమైతే తప్ప వినియోగించవద్దు. దీనిపై ఇక్కడి ప్రజలకు తాము అవగాహన కల్పిస్తున్నామన్నారు.

పి. శ్రీనివాసబాబు, డిప్యూటీ డైరెక్టర్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా వ్యవహరించాలి

● భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్ కుమార్

భైంసా, జూలై 5 : ప్రతి ఒక్కరు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు గాను అప్రమత్తంగా వ్యవహరించాలని భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ సూచించారు. శుక్రవారం భైంసా పట్టణ పరిధిలోని పులేనగర్ కాలనీ పరిధిలో పోలీసుశాఖ చేపట్టిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజలంతా జాగరుకతతో వ్యవహరించాలన్నారు. ఎవరికి కూడా తమ బ్యాంక్ అకౌంట్ల పాస్‌వర్డ్‌ల వివరాలను, వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా వచ్చిన లింక్‌లను షేర్ చేయవద్దన్నారు. ఎలాంటి బహుమతులు వచ్చాయని చెప్పిన, లక్కీ డ్రా ద్వారా విజేతలుగా ఎంపికయ్యారని వివరించిన స్పందించవద్దన్నారు. ఇదే క్రమంలో తమ తమ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు, అనుమానస్పదంగా సంచరించే వ్యక్తులను గుర్తిస్తే వెంటనే సంబంధిత ప్రాంత పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్‌రూల్స్‌ను విధిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు తమ వెంట ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడిపించరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. యువత మత్తు పధార్థాల జోలికి వెళ్లకుండా సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత చదువులు చదివి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పేర్కొన్నారు. గంజాయి క్రయ,విక్రయాలు చేపడితే ఊచలు లెక్కించక తప్పదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తప్పవని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం గాను ప్రతీ ఒక్కరు పోలీసుశాఖకు బాధ్యతాయుతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టౌన్ సీఐ రాజారెడ్డి నేతృత్వంలో పట్టణ ఎస్‌ఐలు షరీఫ్, గౌస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రామ్ జరిగింది. ఇందులో సరైన ధృవీకరణ పత్రాలు, నెంబర్‌ప్లేట్లు లేని 102 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 4 ఫోర్ విల్లర్స్, 3 ఇసుక ట్రాక్టర్లు కలిపి మొత్తం 111 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

గంజాయి నిషేధిత పదార్థాలు లభ్యమైతే కఠినచర్యలు

నిర్మల్ కల్చరల్, జూలై 5 : నిర్మల్ పట్టణంలోని పలు ముఖ్యమైన ప్రాంతాల్లో గురువారం అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కొంతమందిని అదుపు లోకి తీసుకున్నారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... నిషేధిత మత్తు పదార్థాలు, గంజాయి తదితర వాటిని విక్ర యించిన, వాటితో పట్టుబడ్డ వారిపై కఠినచర్యలుంటాయని హెచ్చరించారు. యువత జాగ్రత్తగా ఉండాలని, రాత్రిపూట బయట తిరిగి ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఆర్ఎస్సైలు సాయి, రాజశేఖర్, రవి, స్పెషల్ టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

ముగిసిన ధృవపత్రాల పరిశీలన



విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

బాసర, జూలై, 5 : బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశం కోసం దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్యాప్, స్పోర్ట్స్ కోటల కింద దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ ముగిసింది. రెండో రోజు శుక్రవారం పలు విద్యార్థుల సర్టిఫికేట్లను వైద్యులు, క్రీడా నిపుణులు, ఆయావిభాగాలకు సంబంధించిన నిపుణులు పరిశీలించారు. అనంతరం మెరిట్‌తో పాటు ధ్రువీకరణ పత్రాలను పరిగణలోకి తీసుకొని యూనివర్సిటీ అధికారులు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 8వ తేది నుంచి కౌన్సిలింగ్ ఉంటుందని అధికారులు తెలిపారు. విడతల వారిగా ప్రవేశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి కౌన్సిలింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించామని, వివరాలన్నీ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచామని పేర్కొన్నారు.

పశువులను ఎత్తుకెళ్లిన దొంగలు



ఈ ఎద్దులనే దొంగలు తీసుకువెళ్లారు (ఫైల్)

నర్సాపూర్(జి), జూలై 5 : మండలంలోని చాక్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో ఐదు పశువులను దొంగలు శుక్రవారం ఉదయం మూడు గంటల సమయంలో ఎత్తుకెళ్ళినట్లు రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం మూడు గంటల సమయంలో చాక్‌పల్లి గ్రామంలోని అడ్డిగ సాయన్నకు చెందిన లేగదూడ, నీరటి బోజన్న, అడ్డిగ లింగన్నకు చెందిన ఆవులను ఉదయం సమయంలో పశువులను కట్టేసిన తాడులను సైంతం కోసి వేసి ఎత్తుకెళ్ళారని తెలిపారు. అడ్డిగ లింగన్నకు చెందిన లేగదూడ ఉదయం నుంచి అరుపులతో తన తల్లి రాకకోసం చేస్తున్న శబ్దాలు ఇరుగు పొరుగు వారిని కంట తడి పెట్టించింది. రాంపూర్ గ్రామానికి చెందిన కొండ నారాయణ్‌గౌడ్‌కు చెందిన ఎడ్ల జతను దొంగలు వాహనంలో ఎత్తుకెళ్ళారని స్థానికులు తెలపడంతో ఉదయం పోలీసుస్టేషన్‌కు వెళ్ళి రైతుల ఫిర్యాదులు రావడంతో విచారణ చేస్తున్నట్లు ఎస్సై మునిగెల హన్మాండ్లు తెలిపారు.

పెంబి ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రీజర్ అందజేత

పెంబి, జూలై 5 : పెంబి వాస్తవ్యులు అయిన జంగం మధుకర్ తన భార్య సంతోషిని జ్ఞాపకార్థం పెంబి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫ్రీజర్‌ను విరాళంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సల్ల రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఇటీవల మృతి చెందిన మధుకర్ భార్య సంతోషిని జ్ఞాపకార్థంగా దీన్ని అందజేయడం మండల ప్రజలు హర్షించదగ్గ విషయమన్నారు. దీన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్, కుటుంబ సభ్యులు మాధవి, సూర్య, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మల పుస్తకాలతో పఠనాసక్తి : కలెక్టర్



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, జూలై 5 : బొమ్మల పుస్తకాలు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందిస్తాయని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ రూపొందించిన బొమ్మల పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. రాయడం, చదవడం బొమ్మల పుస్త కాల ద్వారా సులభతరం అవుతాయన్నారు. సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రవీందర్‌రెడ్డి, రీడ్ ఇండియా రాష్ట్ర మేనేజర్ నరసింహాచారి, ప్రాజెక్టు అధికారులు నితిన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఏఎంవో నర్సయ్య, మొదలైన వారు పాల్గొన్నారు.



జడ్పీ ప్రత్యేక అధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఈవో

జడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్

జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆమెతో పాటు పాల్గొన్నారు. జడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించారు. కార్యాలయ పలు విభాగాలను పరిశీలించిన తరువాత అధికారులకు సూచనలు చేశారు.

నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి

మామడ, జూలై 5 : విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన నిర్వహణ తీరును చూసి పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆయా తరగతుల విద్యార్థుల విద్యాప్రగతిని పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులకు బోధనలో మెళకువలు తగు సూచనలు తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం దాని నిర్వహణ పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులంతా పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్‌కుమార్, పాఠ శాల ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి

ముథోల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే రాంరావు పటేల్ పవార్

ముథోల్, జూలై 5 : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని ముథోల్ శాసన సభ్యులు పవార్ రాంరావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా శుక్రవారం బాసర, ముథోల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని వర్గాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. మహిళల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే, నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఆర్ఐ నారాయణ, ఎంపీడీవో రాములు నాయక్, ఏపీవో శిరీష, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపీటీసీలు దేవోజి భూమేష్, లక్ష్మీ నారాయణ, నాయకులు తాటివార్ రమేష్, సతీష్ రెడ్డి, దశరథ్, ధర్మపురి శ్రీనివాస్, మోహన్ యాదవ్, కే. సంతోష్ పటేల్, సాయి, యోగి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

సంక్షిప్త సమాచారం

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు

కుంటాల, జూలై, 5: మండల కేంద్రం కుంటాల ఆదర్శ పాఠశాల నుండి ట్రిపుల్ ఐటీకి 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులను ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థులకు పోటీలు



పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు

నిర్మల్ కల్చరల్, జూలై 5 : నిర్మల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అండర్ 8, 10, 12 వయసు బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. అధ్యక్షుడు పద్మనాభగౌడ్ మాట్లాడుతూ... 150 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. పోటీల్లో గెలుపొందిన వారు హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. యువజన క్రీడల ఇన్‌చార్జ్ అధికారి శ్రీనివాస్, సామ్యూల్, పీడీ పెంటన్న, పీఈటీలు సునీల్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయుల విడుదల : ఎస్టీయూ

నిర్మల్ కల్చరల్, జూలై 5 : జిల్లాలో ఇటీవల జరిగిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను కొన్ని మండలాలకు చెందిన ఎంఈవోలు నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేశారని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్. భూమన్న యాదవ్ ఆరోపించారు. ఈ చర్య వల్ల ఉపాధ్యాయులు మానసిక ఆందోళన గురవుతున్నారని సంబంధిత ఎంఈవోలపై చర్య తీసుకోవాలని కోరారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకోవాలి



కుంటాల, జూలై 5 : విద్యార్థులు తమ ఇండ్ల ముందు మొక్కను నాటి వాటిని సంరక్షించుకోవాలని కుంటాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుంటాల ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్‌లు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చెట్ల పెంపకం వలన కలిగే లాభాల గురించి వివరించారు. విద్యార్థులందరూ వారి తల్లిదండ్రులచే, ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచేలా చూడాలని సూచించారు.

ప్రయాణికుల సౌకర్యార్థం అందుబాటులో రిటైన్ గదులు

● రైల్వే నాందేడ్ డివిజన్ అసిస్టెంట్ మేనేజర్

ఆదిలాబాద్ అర్బన్, జూలై 5: ప్రయాణికుల సౌకర్యార్థం ఆదిలాబాద్ రైల్వేస్టేషన్‌లో రిటైన్ గదులను అందుబాటులోకి తీసుకు వచ్చామని దక్షిణమధ్య రైల్వే నాందేడ్ డివిజన్ అసిస్టెంట్ మేనేజర్ ఎన్.సుబ్బారావ్ అన్నారు. గుడ్‌ఫుడ్ క్యాటరింగ్ సర్వీసెస్, ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించే ఆ గదులను శుక్రవారం ప్రారంభించారు. గదులను పరిశీలించి ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే నాందెడ్ డివిజన్ అసిస్టెంట్ మేనేజర్ ఎన్.సుబ్బారావ్ మాట్లాడుతూ.. విశ్రాంతి కోసం బస చేయాలనుకునే వారి కోసం అన్ని హంగులు, వసతులతో గదులను రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నాందెడ్ స్టేషన్ ఆఫీసర్ రాహుల్ యాదవ్, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌పవార్, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజయ్ పాస్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక రైతు పంటల వివరాలు నమోదు చేయాలి

● జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

నేరడిగొండ, జూలై 5 : ప్రతీ ఒక రైతు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారులు నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బొందిగా గ్రామంలో ఏఈవో మహేందర్ చేపడుతున్న పంటల నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఏఈఓలు ప్రతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి వానకాలం పంటలను నమోదు చేయాలన్నారు. సాగుచేస్తున్న పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు తప్పకుండా తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. పంటల నమోదు ద్వారా పండించిన పంటను విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవన్నారు. ఆయన వెంట ఎంపీఓ భాస్కర్, రైతులు జనార్ధన్, పరశురాం, శ్యామ్, మధుకర్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సమగ్రాభివృద్ధికి కృషి చేశాం

● జైనథ్ మండల జడ్పీటీసీ అరుంధతిరెడ్డి

జైనథ్, జూలై 5: మండలంలో గత ఐదు సంవత్సరాల జడ్పీటీసీ పదవీకాలంలో పార్టీలకు అతీతంగా జైనథ్ మండల సమగ్ర అభివృద్ధికి కృషిచేశామని జైనథ్ మండల జడ్పీటీసీ తుమ్మల అరుంధతిరెడ్డి అన్నారు. శుక్రవారం జడ్పీటీసీ పదవీ విరమణ సందర్భంగా జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ కలెక్టర్ సమావేశ మందిరంలో జైనథ్ మండల తుమ్మల అరుంధతిరెడ్డిని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షిషా పూలమాల శాలువా, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. అభివృద్ధికి సహకరించిన అధికారులు అనాధికారులు, ప్రజా ప్రతినిధులకు మండల ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, జడ్పీ చైర్మన్ రాథోడ్‌జ నార్ధన్, జడ్పీ సీఈవో రత్నమాల, డిప్యూటీ సీఈఓతో పాటు జైనథ్ మండల నాయకులు పాల్గొన్నారు.

పూరిజగన్నాథ్ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

బోథ్, జూలై 5: బోథ్ శాసనసభ్యులు అనిల్ ఒరిస్సా రాష్ట్రంలోని పూరిజగన్నాథ స్వామి ఆలయాన్ని శుక్రవారం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జగన్నాథ స్వామి ఆలయ దర్శనానికి కుటుంబ సభ్యులతో సహా గత రెండు రోజుల క్రితం వెళ్లారు.

లక్ష్యంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి : బోథ్ రేంజ్ అధికారి

బోథ్ , జూలై 5 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని బోథ్ రేంజ్ అధికారి ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ మొదటి సంవత్సరం 5వ తరగతి విద్యార్థులను ఘనంగా స్వాగతించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధికారి మాట్లాడుతూ.. బోథ్ సాంఘికసంక్షేమ గురుకుల కళాశాల రాష్ట్రంలో గుర్తింపు పొందిందని ఈ సందర్భంగా అధికారి పేర్కొన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగారని కొత్తగా వచ్చిన విద్యార్థులు సైతం ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'బొంతల ముచ్చట్లు' పుస్తకావిష్కరణ

బోథ్, జూలై 5: మండల కేంద్రమైన బోథ్ పట్టణంలో పుస్తక రచయిత సాగునీటి శాఖ విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీధర్‌రావు దేశ్‌పాండే రచించిన పుస్తకం బొంతల ముచ్చట్లను ఆవిష్కరించారు. బోథ్ ప్రాంత భౌగోళిక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంస్కృతికి అద్దం పట్టేలా ఈ పుస్తకాన్ని రచిచండం జరిగిందని రచయిత వివరించారు. ప్రభుత్వ పాఠశాల గ్రంధాలయం వద్ద పుస్తకాన్ని ఆవిష్కరించారు. తన చిన్న నాటి గురువులైన అంబదాస్, నందయ్య, దేవన్నలతో పాటు 1978 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు రమేష్ బాబు, నర్సయ్య, సదానందం, అరవింద్‌రావు,శంకర్, మురళి, ముస్తాఫా, సురేష్, వైద్య భాస్కర్ తదితరుల సమక్షంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తకంలో తన అనుభవాలను గురించి రాయడం జరిగిందని వివరించారు.

ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

శ్రీరాంపూర్, జూలై 5: సింగరేణి సంస్థను కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య అన్నారు. బొగ్గుగనుల వేలాన్ని నిరసిస్తూ ఏఐ టీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంస్థకు చెందిన బొగ్గు బ్లాకులను వేలంవేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేంద్ర బొగ్గుశాఖ మంత్రిగా తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి ఉన్నప్పటికీ వేలం వేయడం దారుణమన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సింగరేణికి చెందిన నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో సీపీఐ జిల్లాకార్యదర్శి రామడుగు లక్ష్మణ్, కేంద్రకార్యదర్శి అక్బర్ అలీ, రాష్ట్రసమితి సభ్యులు జోగుల మల్లయ్య, రేగుంట చంద్ర శేఖర్, కలందర్‌అలీఖాన్, యూనియన్ డిప్యూటీ కార్యదర్శి కెవీరభద్రయ్య, బ్రాంచ్‌కార్యదర్శులు ఎస్‌కె బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు కొట్టి కిషన్‌రావు, సీఐటీయూ శ్రీరాం పూర్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

ఆదిలాబాద్ అర్బన్, జూలై 5: ఆత్మీయులను కోల్పోయి బాధలో ఉన్న పలు కుటుంబాలను మాజీ మంత్రి జోగురామన్న శుక్రవారం పరామర్శించారు. భుక్తాపూర్‌లో కాలనీలో నివాసం ఉండే ఏఎస్సై యూనిస్‌ఖాన్ హఠాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకున్న జోగురామన్న అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఖుర్షిద్‌నగర్‌కు చెందిన అబ్దుల్‌రబ్‌చౌస్, కేఆర్‌కే కాలనీలో ఇంటర్మీడియట్ చదువుకున్న బుష్రా మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట యూనిస్‌అక్బర్, సాజిదొద్దిన్, ఇజ్జగిరి నారాయణ అష్రాఫ్, తదితరులు ఉన్నారు.

కోరమండల్ ఎరువుల దుకాణం తనిఖీ

● అమ్మకాలు నిలిపివేయాలని ఏవో ఆదేశం

బోథ్, జూలై 5 : మండల కేంద్రంలోని కోరమండల్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లో కొన్ని పురుగుల మందులకు సంబంధించిన పీసీలు లేకపోవడంతో క్రిమి సంహారక మందుల అమ్మకాలను నిలిపివేయాలని ఏవో సూచించారు. అంతేగాక నూతనంగా వచ్చిన క్రిమిసంహారక మందులు అందుకు సంబంధించిన పీసీలను ఎంట్రీ చేసేంత వరకు అమ్మవద్దని, అమ్మితే తగుచర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు.



తనిఖీ చేస్తున్న అధికారి

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

తలమడుగు, జూలై 5 : జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి కోరారు. శుక్రవారం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికులుగా పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పార్టీ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా చౌకధరల దుకాణాల ఏర్పాటు

నేరడిగొండ, జూలై 5: మండలంలోని ఆరేపల్లి కుంటాల గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు చౌకధరల దుకాణాలు ఏర్పాటు చేయగా.. ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ నెల రేషన్ సరుకులు తీసుకునేందుకు చాలా ఇబ్బందులు పడ్డామన్నారు. ఇప్పుడు తమ గ్రామాలలోనే రేషన్‌షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తప్పవు

● మైనింగ్ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేశ్

నేరడిగొండ, జూలై 5: అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తప్పవని మైనింగ్ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కుప్టి గ్రామ సమీపంలో అక్రమంగా మొరం తరలిస్తున్న జేసీబీని పట్టుకుని రూ.50వేల జరిమానా విధించారు. మండల కేంద్రానికి చెందిన సృజన్‌రెడ్డికి సంబంధించిన జేసీబీకి జరిమానా విధించామని రమేష్ అన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా మొరం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



భూదవ్వకు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అమ్మకు వందేళ్ల పుట్టినరోజు!

● బీర్సాయిపేట్‌లో పండగలా నిర్వహించిన కుటుంబ సభ్యులు

ఉట్నూర్, జూలై 5: ఆదిలాబాద్ జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు గన్నేరువరం నరసయ్య సతీమణి భూదవ్వకు ఆమె కుమారులు శుక్రవారం వందేళ్ల పుట్టినరోజును పండుగలా నిర్వహించారు. జిల్లాలోని మండలంలోని భీర్సాయిపేట్‌లో భూదవ్వకు కుమారులు గన్నేరువరం రాజశేఖర్, కోడలు అనురాధా, కూతురు, అల్లుడు పద్మ, గంగన్నలు కలిసి వందేళ్ల పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకకు తమ బంధువులను సైతం ఆహ్వానించారు. వృద్ధులను మంచిగా చూసుకుంటే వందేళ్ల పాటు క్షేమంగా ఉంటారని ఈ వేడుక రుజువు చేసింది.

రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు

మావల, జూలై 5: ప్రభుత్వ ఐటీఐ రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 రెండవ విడత ప్రవేశం కొరకు ఎన్‌సీ టీవీ ప్యాట్రన్ కింద ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ అడ్మిషన్ కోసం ఆన్‌లైన్‌లో https://iti.telangana.in వెబ్ సైట్‌లో చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు 10 లేదా 8వ తరగతి ఉత్తీర్ణులయి 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు జూలై 15 లోపు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'ఎస్సీ, స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ'

మావల, జూలై 5: హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో గల రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ మెయిన్స్‌కు సంబంధించిన శిక్షణ కోసం 10 నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భగత్ సునీతకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాత పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.3 లక్షలు దాటరాదు. అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఈ శిక్షణకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దీనికి www.tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ శిక్షణకు దరఖాస్తుకు ఈనెల 18 వరకు పూర్తి వివరాల కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కుంటాల రమేష్‌ను సెల్ నెం.9494149416 ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

'విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి'

ఇంద్రవెల్లి, జూలై 5: విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని హీరాపూర్ గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డాక్టర్ శ్రీకాంత్

సహకార సంఘాలతో రైతు బలోపేతం

● నాబార్డు జీఎం ఉషారాణి ● సుంకిడిలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్రిమార్ట్ పరిశీలన

తలమడుగు, జూలై 5: రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని నాబార్డు జీఎం ఉషారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని సుంకిడి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్రిమార్ట్‌ను నాబార్డు జనరల్ మేనేజర్ ఉషారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఇలాంటి ఆర్థిక నష్టం జరుగకుండా సహకార సంఘాల ద్వారా పలు సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సుంకిడి గ్రామంలో అగ్రిమార్ట్‌తో రైతులకు నాణ్యమైన వస్తువులతో తక్కువ ధరకే విక్రయిస్తున్నామన్నారు. తెలంగాణ జిల్లాలోని సుంకిడి లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. అదేవిధంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన నిత్యావసర వస్తువులు విక్రయించాలన్నారు. అదేవిధంగా అమ్మకాల సంఖ్య పెంపు కోసం కృషి చేయాలని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే సహకార సంఘం ద్వారా బరంపూర్‌లో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ పంప్‌కు సంబంధించిన అంశాలను, సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాబార్డు సహాయం ద్వారా అగ్రిమాటుకు వస్తువుల సరఫరా కోసం రూ.10 లక్షల 70 వేల విలువ గల మాక్స్ పికప్ వాహనాన్ని సిబ్బందితో కలిసి ప్రారంభించారు. నాబార్డు ద్వారా సహకార సంఘాల బలోపేతానికి నిధులు అందజేస్తున్నామన్నారు. సంఘం ద్వారా ఏర్పాటు చేసిన అగ్రిమార్ట్ పెట్రోల్ పంప్ తదితర విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం అబ్దుల్ హాస్, ఏడీసీసీ జనరల్ మేనేజర్ సూర్యప్రకాష్, నాబార్డు మేనేజ్‌మెంట్ మనోజ్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, సీవో శ్రీనివాస్, సాగర్, గంగయ్య, భీమావు, ముస్తాఫా, అశోక్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న నాబార్డు జీఎం ఉషారాణి

మొక్కలు నాటి కాపాడే బాధ్యత తీసుకోవాలి

● బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు

ఇంద్రవెల్లి, జూలై 5: మొక్కలు నాటిన తర్వాత వాటిని కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ పుష్పలతతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జూన్ 23 నుంచి ఈనెల 6వరకు జయంతి ఉత్సవాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాడటం తప్పనిసరి అన్నారు. ఇందులో బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, పార్టీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ రాధిక, మాస్కే రాజవర్ధన్, మోరే దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్: ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ వ్యవస్థాపకుడు జయంతిని పురస్కరించుకొని బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఉట్నూర్ పట్టణంలోని సార్వజనిక్ హనుమాన్ ఆలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు గుగ్గవత్ శ్రీరామ్‌నాయక్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మండల అధ్యక్షుడు కోలిపాక రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బింగి వెంకటేశ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి బొడు కిరణ్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి తన్నీరు సతీష్, జిల్లా నాయకులు సాడిగే రాజేశ్వర్, కుటికెల ఆశన్న, తిరుపతి రెడ్డి, గాలి శ్రీకాంత్, ఉగ్గే విజయ్, జాదవ్ గోవింద్, కొండేరి శివాజి, సిల్వేరి లింగన్న, మరికంటి నారాయణ, చింతల భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి కార్యక్రమంలో భాగంగా ఎక్‌పేడ్ మాకే నామ్ అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు వడూర్, కుప్టి, కుమారి, వాంకిడి, రోల్‌మామడ, తదితర గ్రామాలలో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సాబ్లె సంతోష్‌సింగ్ మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని వర్షాలు అధికంగా కురవాలన్న అధిక వేడి తాపం నుంచి ఉపశమనం కలగాలన్నా ప్రతి ఒక్కరు కనీసం ఐదు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు, తదితరులున్నారు.

జైనథ్: బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ పార్టీ నిర్మాత శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి జయంతిలో భాగంగా శుక్రవారం జైనథ్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పార్డి(కె) గ్రామంలో బీజేపీ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో ప్రతి బూత్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. బీజేపీ మోర్చా ఎస్సీ జిల్లా అధ్యక్షులు అస్తక్‌సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లిపేరు మీద ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు, పార్డి (కె) గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తలమడుగు: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ అమ్మ పేరుతో మొక్కలు నాటాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్ అన్నారు. దేవాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఈ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందన్నారు. లో షులవైన నరేష్, లోగిటి పోచన్న, దోనకొండ పోచ్చన్న, సత్యానారాయణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





ఉట్నూర్‌లో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు (ఇన్‌సెట్‌లో ఇంద్రవెల్లిలో మొక్కలు నాటుతున్న దృశ్యం)



మురికి కాలువలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్

పారిశుధ్యం నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వద్దు

తలమడుగు, జూలై 5: వర్షాకాలంలో పలు అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్యంపై ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలోని సుంకిడి, రుయ్యడి, తలమడుగు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇండ్ల వద్ద ఎవరూ కూడా నీటి నిల్వ ఉంచదన్నారు. ముఖ్యంగా మురికి కాలువలో నీటినిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా పరిశుభ్రంపై నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్య తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామాల్లోని పలు వీధుల గుండా పరిశీలించి నిలువ ఉన్న నీటిని పారబోశారు. ఎంపీడీవో చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఒకే గ్రామం నుంచి ట్రిబుల్ ఐటీకి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

భీంపూర్, జూలై 5: మండలంలోని నిపాని గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీలో సీటు సాధించి రాష్ట్ర చరిత్రలో రికార్డు సొంతం చేసుకున్నారు. వరుసగా గత మూడేళ్ల నుంచి నిపాని గ్రామ విద్యార్థులు 10 మంది ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించారు. వీరు కప్పర్ల పాఠశాలలో 10వ తరగతి చదివి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో ఈ సంవత్సరం కూడా గడ్డం దీప్తి, ఆర్‌పెల్లి నాగవిందు, పూదరి గంగోత్రి, పులి శరణ్య, పెరిమెల మేఘనలు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశావల ఉపాధ్యాయులు విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందనలు తెఇపారు. అయితే తమ గ్రామానికి చెందిన విద్యార్థులు వరుసగా ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించడం పట్ల నిపాని గ్రామస్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, జూలై 5: డీఎల్ఎస్ఏ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ సెక్రటరీ సౌజన్య మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల కలిగే అనార్థాలు, నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మిషన్ శక్తి పథకం, బేటీ బచావో బేటీ పడావో గురించి డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ యశోద వివరించారు. సఖి కేంద్రం సేవలను నిర్వాహకులు సరస్వతి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సీసీఐ పరిశ్రమను తెరిపించాలి'

ఆదిలాబాద్ అర్బన్, జూలై 5: జిల్లాలో మూతబడి ఉన్న సీసీఐ పరిశ్రమను తెరిపించే బాధ్యత ఎంపీ పైననే ఉంటుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాసేవభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు సార్లు జిల్లా ప్రజలకు బీజేపికి అధికారం ఇచ్చారని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఆ పార్టీ నేతలపై ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా చేసిందేమి లేదని, కొత్తగా ఎంపికైనా బీజేపీ ఎంపీ జిల్లా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు డేరా కృష్ణారెడ్డి, జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్‌రంజాని, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, జిల్లా మహిళ అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, కౌన్సిలర్లు తదితరులున్నారు.

సిర్గాపూర్ ఎంపీటీసీకి గ్రామస్థుల సన్మానం



ఎంపీటీసీని సన్మానిస్తున్న సిర్గాపూర్ గ్రామస్థులు

దిలావర్‌పూర్, జూలై 5 : ఎంపీటీసీగా ఐదేళ్ల పాటు సేవలందించిన ఏలేటి రవీందర్‌రెడ్డిని సిర్గాపూర్ గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. గ్రామ సమస్యలు పరిష్కరించడంలో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌కు రవీందర్‌రెడ్డి సహకరించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ముధోల్, జూలై 5 : ముధోల్ మండలం ముద్గల్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సలావుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ దత్తహరి, వీవోఏ ప్రశాంత్, కారోబార్ గణపతి, ఆశా వర్కర్ సుమన్ బాయి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయండి

తానూర్, జూలై 5 : ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో బదిలీ పొందిన ఉపాధ్యాయులందరిని తక్షణమే రిలీవ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ ఈయూ) నిర్మల్ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు అన్నారు. శుక్రవారం తానూర్‌లో ఆయన మాట్లాడుతూ బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయక పాత పాఠశాలలో కొనసాగించడం ఏంటని ప్రశ్నించారు. ఇంతకు ముందు కూడా ఈ విధంగానే చేయడంతో సీనియారిటీ కల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా బదిలీ కోసం వేచి చూసిన ఉపాధ్యాయులు అందరిని రిలీవ్ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు కోరారు. నూతన నియామకాలు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది కాబట్టి విద్యా వాలంటీర్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్యా యత్నం

నవీపేట, జూలై 5 : నిజామాబాద్‌కు చెందిన ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి నిర్మల్ జిల్లా బాసర సమీపంలోని గోదావరిలో దూకి ఆత్మహత్య యత్నానికి శుక్రవారం ప్రయత్నించింది. స్థానికులు తెలిపిన ప్రకారం 12 సంవత్సరాల కుమార్తె, 8సంవత్సరాల కుమారుడితో కలిసి సంబంధిత మహిళ యంచ గోదావరిలో దూకడానికి యత్నించింది. ఇదే సమయంలో మండలంలోని మిట్టాపూర్ మాజీ సర్పంచ్ అనిత భర్త సతీష్, ఫకీరాబాద్‌కు చెందిన రాజులు వారిని పక్కకు లాగి కాపాడారు. అనంతరం బాధితులను బాసర పోలీసులకు అప్పగించారు. తన భర్త మేస్త్రీ పని చేస్తాడని, తరుచు గొడవ పడడంతో మనస్థాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు మహిళ పేర్కొన్నారు. ఇద్దరు పిల్లలతో సహ మహిళను కాపాడిన సతీష్, రాజులను గ్రామస్థులు అభినందించారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

వినతిపత్రం అందజేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది

లక్ష్మణచాంద, జూలై 5 : పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది స్థానిక ఎంపీడీవో రాంప్రసాద్, ఈవోపీఆర్డీ నసీరొద్దీన్‌లకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత ఐదు ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వేతనాలు రాని కారణం గా డబ్బులు లేక జీవనం దుర్భరంగా మారిందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలలో చెత్త సేకరణ పనుల నుంచి మొదలు కొంటే వీధి దీపాలు, రోడ్ల పరిశుభ్రత, స్మశాన వాటికలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ భవనం, డ్రైనేజీ క్లీనింగ్, క్లోరినైజేషన్, డంపింగ్ యార్డ్ తదితర పనులన్నీ తామే చూసుకుంటున్నామన్నారు. ఇంత ప్రాముఖ్య కలిగిన పనులు చేస్తున్న మాకు జీతాలు సక్రమంగా ఇవ్వక పోవటం దారుణమని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జీతాలు మంజూరు చేయాలన్నారు. మా డిమాండ్లను నెరవేర్చాలని గతంలో సమ్మె చేస్తే కొన్ని డిమాండ్లను తీరుస్తూ గత ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని కానీ ఇప్పటి వరకు ఆ డిమాండ్లు కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం స్పందించి మా సమస్యలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీడీవో రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ

శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన నాయకులు



మొక్కలు నాటుతున్న దృశ్యం

భైంసా రూరల్, జూలై 5 : మండలంలోని చుచుంద్ గ్రామంలో శుక్రవారం భారత్ జన సంఘం పార్టీ స్థాపకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారత దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒకటే విధానం ఒకే రాజ్యాంగం ఉండాలని కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేయాలని నిరసన వ్యక్తపరిచినటువంటి మొట్టమొదటి వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. సనాతన ధర్మాన్ని, హిందువుల ఐక్యత కొరకు హిందువుల కోసం అనేక సందర్భాల్లో పోరాడినటువంటి మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు శివయాదవ్, గణేష్, మండల భాజపా ప్రధాన కార్యదర్శి అశోక్ బండారి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సాయినాథ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజేశ్వర్ పటేల్, మాజీ ఎంపీటీసీ నాగేష్ పటేల్, యువ మోర్చా నాయకులు సుధాకర్, ప్రసాద్, సాయి, కార్యకర్తలు దత్తురాం పటేల్, ఎన్. సిద్ధిరాం, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసిన వారిని ప్రజలు తప్పక ఆదరిస్తారు

దిలావర్‌పూర్ తహసీల్దార్ స్వాతి



మాట్లాడుతున్న తహసీల్దార్ స్వాతి

దిలావర్‌పూర్, జూలై 5 : సేవ చేసిన వారిని ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని తహసీల్దార్ స్వాతి అన్నారు. పదవీ కాలం పూర్తి చేసుకున్న మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీలను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... పదవీ కాలంలో మనం చేసిన సేవ భవిష్యత్‌కు కొలమానమవుతుందన్నారు. మంచి పనులు చేస్తే ప్రజలు తిరిగి ఆదరిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలను, జడ్పీటీసీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ పాల్దే అక్షర అనిల్ మాట్లాడుతూ... తన పదవీ కాలంలో మండల అభివృద్ధికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, ఎంపీటీసీలు రవీందర్ రెడ్డి, బాపురావు, జయసుధ, ఎంపీవో అజీజ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ వీపీ రమణారెడ్డి, స్థానిక నాయకులు దేవేందర్‌రెడ్డి, అనిల్, రమణ, యూసుఫ్, ధని రవి, కోడె నవీన్, గంగారెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



జడ్పీటీసీని సన్మానిస్తున్న అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు

బీజేపీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



నిర్మల్ కల్చరల్, జూలై 5 : ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు శుక్రవారం అమ్మకోసం అమ్మతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ఇందిరానగర్ కాలనీలో బీజేపీ నాయకులు మొక్కలు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు కే. అంజుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ... శనివారం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షుడు విధిగా ప్రతి గ్రామంలో ఒక మొక్క నాటి అమ్మతో ఫోటో దిగి సరళ్ యాప్‌లో అప్లోడ్ చేయాలని పిలుపునిచ్చారు. మానవ మనుగడకు మొక్కలు దోహదం చేస్తాయని, స్వచ్ఛమైన గాలి లభిస్తుందని ఆయన అన్నారు. నాయకులు అయ్యన్నగారి భూమయ్య, సామ రాజేశ్వర్‌రెడ్డి, గాదె విలాస్, ఆడెపు సుధాకర్, రచ్చ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలంపాటలు రద్దు చేయాలని ధర్నా

నిర్మల్ కల్చరల్, జూలై 5 : కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గుగనుల వేలం రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ... కేంద్రం మూడోసారి అధికారం చేపట్టిన తరువాత సింగరేణికి వేలంపాటలు నిర్వహించి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. సింగరేణి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందని కార్మికుల ప్రయోజనాలు బలి పెట్టడం దుర్మార్గమైన నిర్ణయమని ఆరోపించారు. నాయకులు ఎస్ఎన్ రెడ్డి, డి. నూతన్‌కుమార్, నంది రామయ్య, రాజు, కే. రాజన్న, హరిత, బి. సురేష్, భూక్యా రమేష్, తిరుపతి, నర్సయ్య, ఎస్. గంగన్న, గఫార్ పాల్గొన్నారు.

andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 35.3 | కనిష్ఠం 25.7

ఆంధ్రజ్యోతి

ఆదిలాబాద్ జిల్లా వార్తలు

5

శనివారం 6 జూలై 2024







● జిల్లాకేంద్రంలో డ్రై డేను నిర్వహిస్తున్న ఆయా శాఖల అధికారులు



సీజనల్.. ముప్పు!

- జిల్లాలో సీజనల్ వ్యాధుల బారిన పడి జ్వరం తీవ్రతతో వణికిపోతున్న జనం
- రోజురోజుకూ వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు
- ఏజెన్సీ ప్రాంతాల్లోనే ఎక్కువగా నమోదవుతున్న డెంగ్యూ పాజిటివ్ కేసులు
- పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ అధ్వానంగా మారిన పారిశుధ్య వ్యవస్థ
- సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తత లేకుంటే ఇక అంతే సంగతి
- జిల్లావ్యాప్తంగా 163 హైరిస్క్ గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని 55 ఏరియాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

ఆదిలాబాద్, జూలై 5(ఆంధ్రజ్యోతి): అసలే వర్ష కాలం.. ఆపై వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలో సీజనల్ వ్యాధుల బారీన పడి జ్వరం తీవ్రతతో వణికి పోతున్నారు. ఇన్నాళ్లు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసిన ప్రస్తుతం ఎండల తీవ్రతతో జనం సతమతమవుతున్నారు. వానా కాలం సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచిపోతున్నా.. అధికారులు ఇంకా అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు. ప్రధానంగా ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాలలో పరిస్థితులు మరి అధ్వానంగా కనిపిస్తున్నాయి. జిల్లాలో 163 హైరిస్క్ గ్రామాలతో పాటు మున్సిపాలిటి పరిధిలోని 55 ఏరియాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తున్నారు. కలుషితమైన తాగునీరు, దోమకాటు వ్యాధులు పెరిగిపోతున్నాయి. ప్రతి శుక్రవారం ఆయా శాఖల సమన్వయంతో డ్రై డేను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నా.. సీజనల్ వ్యాధుల కు అడ్డుకట్ట పడడం లేదు. ఇప్పటికీ పలు గ్రామాలలో శుద్ధనీరు అందుబాటు లో లేకపోవడంతో వ్యవసాయ బావుల పైననే ఆధార పడి దాహం తీర్చుకోవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. వానాకాలం ప్రారంభం కావడంతో విష జ్వరాలు, జలుబు, దగ్గు లాంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. కలుషిత తాగునీటితో టైఫాయిడ్, డయేరియా, వాంతులు, విరేచనాలు లాంటి వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఈ యేడు జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 9,013 మంది విష జ్వరాల బారీన పడగా.. 12 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. అధికార యంత్రాంగం అప్రమత్తంగా లేకుంటే సీజనల్ వ్యాధుల ముప్పు తప్పదన్న హెచ్చరికలు వస్తున్నాయి.

గడిచిన ఆరు నెల్లో నమోదైన సీజనల్ వ్యాధుల వివరాలిలా..

వ్యాధి	నమోదైన కేసులు
1. డయేరియా	8,482 కేసులు
2. బంకబైలు	12 కేసులు
3. టైఫాయిడ్	2,329 కేసులు
4. విష జ్వరాలు	9,013 కేసులు
5. శ్వాసకోస వ్యాధులు	1,766 కేసులు
6. కుక్కకాటు	1,424 కేసులు
7. పాముకాటు	04 కేసులు

జిల్లాలో డెంగ్యూ కేసుల వివరాలిలా..

పీహెచ్సీ	నమోదైన కేసులు
అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం	04 పాజిటివ్ కేసులు
బజార్హత్నూర్ పీహెచ్సీ	01 పాజిటివ్ కేసు
ఇంద్రవెల్లి పీహెచ్సీ	02 పాజిటివ్ కేసు
ఇచ్చోడ పీహెచ్సీ	01 పాజిటివ్ కేసు
సైద్పూర్ పీహెచ్సీ	01 పాజిటివ్ కేసు
హమాలీవాడ పీహెచ్సీ	01 పాజిటివ్ కేసు
ఖుర్షీద్నగర్ పీహెచ్సీ	01 పాజిటివ్ కేసు
పుత్లిభౌలి పీహెచ్సీ	01 పాజిటివ్ కేసు

వణికిస్తున్న డెంగ్యూ

దోమకాటు భారీన పడడంతో డెంగ్యూ పాజిటివ్ కేసులు పెరిగి పోతున్నాయి. జిల్లాలో ఏజెన్సీ, రూరల్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు 12 డెంగ్యూ పాజిటి వ్ కేసులు నమోదు కాగా ఎక్కువగా ఏజెన్సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోనే పాజిటివ్ కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తుంది. ఈయేడు జనవరి నుంచి జూన్ వరకు ఏజెన్సీ పీహెచ్సీల పరిధిలో 9 డెంగ్యూ కేసులు నమోదు కాగా, అర్బన్ పరిధిలో మూడు కేసులు నమోదయ్యాయి. ఎక్కువగా ఆదిలాబాద్రూరల్ మండలంలోని అంకోలి పరిధిలో నాలుగు కేసులు నమోదైనట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. యేటా జూన్ మాసాన్ని మలేరియా మాసంగా వైద్య ఆరోగ్యశాఖ పరిగణిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడంతో మలేరియా అదుపులోనే కనిపిస్తుంది.

జూన్ ముగిసిపోయినా.. వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల్లో భారీ వ్యత్యాసం ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితులతో జ్వరం, జలుబు, దగ్గు లాంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. తాగునీరు మారడం, కొత్త నీరుతో పిల్లలు గొంతు, ముక్కు సంబంధిత శ్వాసకోస వ్యాధుల బారీన పడి ఇబ్బందులు పడుతున్నారు. పెద్దలు జ్వరంతో మంచం పడుతున్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం

పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎటుచూసినా చెత్తాచెదారమే దర్శనమిస్తోంది. ఇప్పటికే స్థానిక సంస్థల పదవీకాలం ముగిసిపోవడంతో అంతటా ప్రత్యేకాధికారుల పాలనే కొనసాగుతోంది. పారిశుధ్య నిర్వహణ సరిగా చేపట్టకపోవడంతో పరిసరాలు కంపు కొడుతూ ఈగలు, దోమల బెడద విపరీతంగా పెరిగి పోతోంది. మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు కొనసాగుతున్న ఇళ్లమధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో మురికినీరు నిలిచి దోమల బెడద ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు మారుమూల గిరిజన గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేయక పోవడంతో సీజనల్ వ్యాధుల బారీనపడి చలి జ్వరంతో వణికి పోతున్నారు. జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీలైనా తలమడుగు, నేరడిగొండ, ఉట్నూర్, బోథ్, ఇచ్చోడ, గుడిహత్నూర్, బేల మండలాల్లో పారిశుధ్య నిర్వహణ మరీ అధ్వానంగా కనిపిస్తోంది. అలాగే మున్సిపల్ పరిధిలోను పారిశుధ్య పనులను చేపడుతున్నా.. పరిస్థితుల్లో మార్పు మాత్రం కనిపించడం లేదు. దీంతో పందులు, కుక్కల స్వైర్యవిహారం పెరిగిపోయి దోమలు, ఈగల బెడద కనిపిస్తోంది. సీజనల్ వ్యాధులకు కారణమవుతోంది. మున్సిపాలిటీతో పాటు గ్రామ పంచాయతీ ల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసిన సక్రమంగా సద్వినియోగం చేసుకో కపోవడంతో రోడ్ల వెంట చెత్తాచెదారం అధ్వానంగా కనిపిస్తోంది. కొన్ని గ్రామాలలో ఖాళీ ప్రదేశాలలో చెత్తను పారేయడంతో పరిసరాలు అధ్వానంగా మారాయి.

అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం

: డా.నరేందర్రాథోడ్, డీఎంహెచ్వో, ఆదిలాబాద్



సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రతీ శుక్రవారం డ్రై డేని నిర్వహిస్తున్నాం. వివిధ శాఖల సమన్వయంతో డెంగ్యూ వ్యాధిని అరికట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫివర్ సర్వేను నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లావ్యాప్తంగా ఏడు బర్త్ వెయింటింగ్ రూమ్లను ఏర్పాటు చేశాం. ముఖ్యంగా నీటి, కీటక జనిత వ్యాధులను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాం.

సంక్షిప్త సమాచారం



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు సర్ఫరాజ్

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

ఆదిలాబాద్ రూరల్, జూలై 5: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మామిడిగూడ, వాన్వట్ ఆశ్రమం ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించినట్లు అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సర్ఫరాజ్ తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా మెడికల్ క్యాంపులను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. హెల్త్ సూపర్వైజర్ బొమ్మెంత సుభాష్, లక్ష్మీబాయి పాల్గొన్నారు.

రిటైనింగ్ రూముల ప్రారంభం

ఆదిలాబాద్ రూరల్, జూలై 5: ప్రయాణికుల సౌకర్యార్థం ఆదిలాబాద్ రైల్వే స్టేషన్లో రిటైనింగ్ రూములను దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఎస్.సుబ్బారావు శుక్రవారం ప్రారంభించారు. ఐఆర్సీటీసీ, గుడ్ ఫుడ్ క్యాటరింగ్ సర్వీసెస్ సంయుక్తంగా నిర్వహించనున్న రిటైనింగ్ గదుల్లో అన్ని సదుపాయాలతోపాటు భద్రత ఉంటుందని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇచ్చోడ, జూలై 5: ఇచ్చోడ, నర్సాపూర్ సబ్స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా సబ్స్టేషన్ పరిధిలో పలు విద్యుత్తు తీగల సవరణలు, తదితర పనుల కారణాంగా అంతరాయం ఏర్పడనుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

ఉపాధిపై ఉచిత శిక్షణ

భోథ్, జూలై 5: స్వామి రామానంద తీర్థ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగులైన యువతీ, యువకులకు 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల వారికి వివిధ కోర్సులపై ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత నివాస భోజన వసతి కల్పించడం జరుగుతుందని శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత వివిధ రంగాల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. బీకాం ఉత్తీర్ణులైన వారికి అకౌంట్ అసిస్టెంట్ ఐటీఐ డిప్లొమా పూర్తి చేసుకున్న వారికి సోలార్ సిస్టమ్, ఇన్సులైజేషన్ పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారికి బ్యూటీ సీఎస్ కోర్సు మొబైల్ రిపేరింగ్ బ్యాగు మేకింగ్పై శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9533650208 నెంబర్లో సంప్రదించాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ రాజార్షిషా ● జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్, జడ్పీటీసీలకు సన్మానం ● పాల్గొన్న అధికారులు, సిబ్బంది



జడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్

ఆదిలాబాద్ అర్బన్, జూలై 5: అధికారులకు పదవీ విరమణ, బదిలీ ఉంటుందని, రాజకీయ నాయకులకు ఉండవని పదవీ కాలం ముగిసిన ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. జడ్పీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో వారిని సత్కరించారు. జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్తో పాటు జడ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యులను శాలువాతో సత్కరించి మెమోంటోలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలకు కూడా ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించడానికి వీలుంటుందన్నారు. ఐదేళ్ల పాటు జడ్పీ పాలకవర్గం మంచి పాలన అందించిందన్నారు. బిల్లులు, మంజూరైన ఇతర పనులను పూర్తి చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మాట్లాడుతూ ఐదేండ్ల క్రితం 2019 జూలై 5న ఇదే జిల్లా పరిషత్లో జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్గా తను ప్రమాణ స్వీకారం చేశామని తెలిపారు. ఐదేళ్ల పాటు సర్వసభ్య సమావేశంలో పార్టీలకు అతీతంగా ప్రతీఒక్క సభ్యుడు ప్రజా సమస్యలపైనే నిలదీశామన్నారు. వ్యక్తిగతంగా ఎన్నడు మాట్లాడలేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎన్నటికీ మరిచి పోలేనిదన్నారు. ప్రజల కోసం పని చేసే వారికి ఎన్నడు కూడా విరమణ ఉండదని, ప్రజాక్షేత్రంలో మరింత ముందుకు సాగుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్క రించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి తదితరులున్నారు.

● జడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

ఆదిలాబాద్ అర్బన్: ఆదిలాబాద్ జిల్లా పరిషత్ పదవి కాలం గురువారంతో ముగిసింది. కాగా జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాజార్షిషాను ప్రభుత్వం నియమించింది. శుక్రవారం స్థానిక జడ్పీ కార్యాలయంలోని చాంబర్లో ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జడ్పీ సీఈవో రత్నమాల, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

● 'నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలి'

ఆదిలాబాద్ అర్బన్: వనమహోత్సవం కార్యక్రమం ద్వారా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. 75వ వజ్రోత్సవ వనమహోత్సవ కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ లెవెల్ మానిటరింగ్, కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజార్షిసా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో వంద శాతం లక్ష్యాలను పూర్తి చేసేందుకు శాఖల వారీగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ప్లాంటేషన్ పూర్తయిన తర్వాత నాటిన మొక్కల పూర్తి వివరాలను పోర్టల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. మొక్కలు నాటే స్థలాన్ని 3రోజుల్లో పరిశీలించి ఆ స్థలంలో ఎన్ని మొక్కలు నాటవచ్చో పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో ఉన్న 468 జీపీలలో ఉన్న నర్సరీలలో ఉన్న స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవం ద్వారా వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అటవి శాఖ అధికారులు నిత్యం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగించేందుకు చొరవ చూపాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో పూల, పండ్ల మొక్కలను అందజేయాలని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖలు, మున్సిపల్ పరిధిలో 46లక్షల వన మహోత్సవం లక్ష్యం ఉందన్నారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, డీఆర్డీవో సాయన్న, సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీవోలు, డీపీఎంలు, ఏపీఎంలు, ఎంపీవోలు, డ్వామా ఏవోలు, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

● జిల్లాలో పలుచోట్ల డ్రైడే- ఫ్రై డే కార్యక్రమాలు



ఆదిలాబాద్ రూరల్, జూలై 5: వర్షాకాలం నేపథ్యంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్వో నరేందర్ రాథోడ్ సూచించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్లోని కొలిపూరలో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ దోమల వృద్ధి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కర పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్, అదనపు డీఎంహెచ్వో సాధన, జిల్లా మలేరియా నివారణాధికారి శ్రీధర్, డీవైఎస్వో వెంకటేశ్వర్లు, మెప్మా, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రై డే-డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఏఎన్ఎంలు తూర్పబాయి, సుశీల ఆధ్వర్యంలో ఆశా సిబ్బంది పాల్గొని గ్రామంలోని ప్రతీ ఇం టింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటి వద్ద పనికిరాని వస్తువులను ఉంచరాదని, వీటిలో నీరు చేరి దోమలు అధికమై మలేరియా, డెంగ్యూ, వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని సూచించారు. ఇందులో ఏఎన్ఎంలు తూర్పబాయి, సుశీల, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

● పరిశుభ్రత పాటించాలి : డాక్టర్ నిఖిల్రాజ్

భీంపూర్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భీంపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ రాజ్ అన్నారు. ఆయన సిబ్బందితో కలిసి ఫ్రైడే డ్రైడే జాతీయ కీటక జనతా ఆరోగ్య అవగాహనలో భాగంగా శుక్రవారం అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అర్లి(టి) అనుబంధ గిరిజన గ్రామం మందపల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిల్ రాజ్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా క్లోరినేషన్ చేసిన నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, సిబ్బంది గంగాధర్, మాయావతి, పంచాయతీ కార్యదర్శి రవికాంత్, తదితరులు ఉన్నారు.

కొండాపూర్లో ఫ్రై డే-డ్రై డే కార్యక్రమం



మందపల్లిలో శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్త

'అసంపూర్తి పనులను పూర్తిచేయాలి'

ఉట్నూర్, జూలై 5: ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త అన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వసతి భవనాలు, తరగతి గదులు వంట గదులు ప్రహరీలను, మరుగుదొడ్ల పనులను సకాంలలో పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో దెబ్బతిన్న ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉండే ప్రాంతాల రోడ్లను, వంతెనలను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలన్నారు.ఏ విధంగా అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాలను కూడా పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న బిల్లులు త్వరగా చెల్లించే విధంగా చూస్తామన్నారు. ఇందులో ఈఈ రాథోడ్భీమ్రావ్, డీఈలు శివప్రసాద్, నిరంజన్, శభాస్హమ్మద్, సంతూష్, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ఆ బడిలో ఒకే ఒక్కడు!!

● అంతర్గాంలో ఐదు తరగతులకు ఒక్క ఉపాధ్యాయుడు

భీంపూర్, జూలై 5: మండలంలోని అంతర్గాం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఐదు తరగతులకు కలిపి మొత్తం 81 మంది విద్యార్థులు ఉండగా.. ఒకే ఒక్క ఉపాధ్యాయుడు విజయ సారథి బోధన కొనసాగిస్తున్నాడు. పాఠశాలలో మొత్తం మూడు పోస్టులు ఉండగా.. ఏడాది క్రితం ఒకరు అనారోగ్యంతో చనిపోగా, ఇటీవలే ఒక ఉపాధ్యాయుడు పదోన్నతిపై వెళ్లారు. ఇప్పుడున్న ఒకే ఒక్క ఉపాధ్యాయుడు సైతం బదిలీ కాగా.. రిలీవర్ రాకపోవడంతో ఆయన ఇక్కడే ఉండిపోయారు. దీంతో విద్యార్థులందరినీ ఒకే చోట కూర్చోబెట్టి బోధనకు బదులు వారిని సర్దిచెప్పేందుకే సమయం సరిపోతుందని సదరు ఉపాధ్యాయుడు విజయ సారథి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరంగా సెలవు పెడితే మాత్రం పాఠశాలకు అనధికార సెలవు ప్రకటించాల్సిందని చెబుతున్నాడు.

'ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి'

ఆదిలాబాద్ రూరల్, జూలై 5: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలను మానుకోవాలని పార్టీల నాయకులు పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదానీ ఆస్తులు పెంచడానికి సింగరేణిని ఆయనకు కట్టబెట్టడానికి బొగ్గు గనులను వేలం వేస్తుందని విమర్శించారు. సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. సంగిరేణికే బొగ్గు గనులను అప్పగించాలని డిమాండ్ చేశారు.